# జమీన్‌రైతు

ESTD. 1930
Regd. No. H. NL. 18
సంపుటి: 58 సంచిక: 1
1-1-1988
శుక్రవారం
12 పేజీలు రూపాయి

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు • • • మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి


# రాజకీయ సంక్షోభం అనివార్యమా?

రాష్ట్ర రాజకీయాలలో 1988, పెద్ద ...మే సృష్టించేట్టుంది. ముఖ్యంగా ...రామారావుకి నూతన సంవత్సరారంభం నుంచి దినదినగండమే! ఆయనపై బహిరంగా వచ్చిపడిన ఆరోపణలపై హైకోర్టు విచారణ సరిగ్గా 1987 డిసెంబరు 31 తేది పూర్తయింది. తీర్పు వెలువడుతుందేమోననే ఆశకూడా ...లేకుండా, సంక్రాంతి సెలవుల్లోనే ...ప్రకటిస్తామని న్యాయమూర్తులు ...స్పష్టంచేసింది. ...రామారావు రాజకీయ భవిష్యత్తును ...తీర్పు నిర్దేశించబోతుంది. అందు...

తెలుగుదేశం ప్రభుత్వానికి ...వుండదు. శ్రీనివాసులురెడ్డి సంక్షోభం నుంచి సులభంగా బయటపడగలిగిన తర్వాత వారిని కలవరపరుస్తున్న సమస్య ఇదొక్కటే! తీర్పు ప్రతికూలమైతేమాత్రం రాష్ట్రంలో రాజకీయ సంక్షోభం తలఎత్తే అవకాశంవుంది.

ఇదిట్లావుంటే ఇటు ఎమ్మెల్యేలలో అటు ప్రజలలో తనపట్ల తగ్గుతున్న ఆదరణను పునరుద్ధరించుకోవడానికి; తనకు ప్రజాదరణ తగ్గిపోయిందనే ప్రచారాన్ని ఎదుర్కోవడానికి ఎన్టీఆర్ జనవరి 9 తేది బ్రహ్మాండమైన ప్రజాప్రదర్శన తలపెడుతున్నారు. ఇది ఒక విధంగా బలప్రదర్శనే! పార్టీ ఐదవ వార్షికోత్సవం సందర్భంగా జరగవలసిన ఎన్నికలను, చంద్రబాబు రిటైర్మెంట్ ప్రహసనాన్ని కూడా ఇందుకోసమే వాయిదావేశారు. పార్టీలో, బయట పెచ్చరిగిపోతున్న ప్రత్యర్థుల నోరుమూయించడానికి ఈ బలప్రదర్శనను ఒక సాధనంగా వాడుకోవాలని ఆయన తలంపు.

ఇందుకు బలీయమైన కారణం కూడా వుంది. శ్రీనివాసులురెడ్డి సంక్షోభం; హైకోర్టులో విచారణల సందర్భంగా ఎన్టీఆర్‌పై న్యాయవాదులు విసిరిన విసుర్లు, సాక్ష్యాలుగా వారు సమర్పించిన పత్రాలు చూసి తెలుగుదేశం ఎమ్మెల్యేలు, ఎంపీలలో నాయకత్వంపట్ల భయం పోయింది. అలుసు ఏర్పడింది దాని ఫలితమే తెలిసైచర్ పార్టీ సమావేశంలో ఎమ్మెల్యేల విర్రవియ ప్రసంగాలు! తర్వాత జరిగిన ఎంపీల సమావేశంలోకూడా ఎన్టీఆర్ ఇటువంటి కటువైన మాటలు వినవలసి వచ్చింది. అనంతపురం పార్లమెంట్ సభ్యుడు శ్రీ రామచంద్రారెడ్డి ఎన్టీఆర్ తనను సన్యాసిగా చెప్పుకోవడం పట్ల అభ్యంతరం తెల్పారట. ఎగతాళిగా మాట్లాడారట ఇది తన స్వవిషయమని ఎన్టీఆర్ అడ్డు చెప్పబోయినా విన్పించుకోలేదట అంతకుక్రితం ఢిల్లీలో జరిగిన సమావేశంలో శ్రీ విశ్వంకరావు వెంకటరత్నం తెలుగుదేశంనాయకత్వం తీరును అధిక్షేపిస్తూచాలా కఠినంగా మాట్లాడారు. మాజీమంత్రి. ఎమ్మెల్యే శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి రాజీనామా ప్రహసనం, ఆయన్ను బుజ్జగించడానికి ఎన్టీ ఆర్ స్వయంగావెళ్ళి కాళ్ళు పట్టుకోవడం అందరికీ తెలిసిందే!

ఈ పరిస్థితులిట్లా కొనసాగితే ప్రభుత్వం నిర్వహించడం కష్టతరమని, పార్టీ సభ్యులను భయభక్తుల్లో పెట్టడం అవసరమని ఎన్టీఆర్ భావిస్తున్నారు.

అయితే ఆయన కిదివరకటివలె చిన్నల్లుడు చంద్రబాబునాయుడు నుంచి పూర్తి స్ఫూర్తిగా సహకారం లభించడంలేదు. తాతపోతే కొంత ఎవరిది అన్న ప్రశ్న ఉదయించినప్పుడు ఎన్టీ ఆర్ ఎవరిపట్ల మొగ్గుచూపుతారోననే సంశయంతో, ఎంత చాకిరీచేసినా చివరికి మిగిలేదేమీ వుండదనే నిస్పృహతో చంద్రబాబునాయుడు తగ్గివున్నారు. తన కష్టానికి ఎప్పటికైనా పదవిరూపంలో ప్రతిఫలం దొరకుతుందనే ఆశ వుండేదాయనకు! ...మధ్యలో తోడల్లుడు డాక్టర్ వెంకటేశ్వరరావు ప్రత్యర్థిగా తయారైనారు. ఒక దశలో ఆయనే ఎన్టీ ఆర్‌కు వారసుడన్న ప్రచారమూ ఉధృతంగా జరిగింది. తెలిసైచర్ పార్టీ సమావేశంలో ఉపేంద్ర ద్వారా ఆ ప్రచారాన్ని ఖండించవలసి వచ్చింది.

ఈలోగా, ఎన్టీఆర్ కొందరు ఆంతరంగికులతో ముచ్చటిస్తూ, 'నాకంఠంలో ప్రాణముండగా నేను, బాలయ్య తప్ప

—కొరవ 7వ పేజీలో

★ పదవి దిగవలసివస్తే బాలకృష్ణని గద్దెనెక్కించడానికి ఎన్టీఆర్ సన్నాహాలు

★ ప్రత్యర్థుల నోరుమూయించడానికి జనవరి 9 తేది బలప్రదర్శన!

★ కోర్టుతీర్పులో ఇందిరాగాంధీ వైఖరి అనుసరించాలని నిర్ణయం?

## హైదరాబాదు వృత్తాంతం


...తెలుగుదేశం నాయకులు గుండెలు ...ప్పుల్లో పెట్టుకుని కాలం గడుపుతున్నారు. తీర్పు ఎట్లా వుంటుందోనన్న ...వారి ముఖాలలో స్పష్టంగా కన్పడు...ంది. తీర్పు ఎట్లావుంటుంది, తదనంతర పరిణామాలతో ఎట్లా వ్యవహరించాలి అన్న విషయమై చర్చించడానికి ...లతో ఒక సమావేశం జరిపారు. ...విషయంలో అనుసరించదగిన ...వ్యూహంపై న్యాయనిపుణుల సలహాలు ...తీసుకోవాలని నిర్ణయించారట. ...తీర్పు ఎన్టీఆర్‌కు అనుకూలమైతే, ఇక ...


BPL-TV

SANYO జపాన్ టెక్నాలజీతో

బెంగుళూరు ధరకు లభిస్తుంది

| మోడల్ | ఆంధ్రప్రదేశ్ ధర | బెంగుళూరు ధర |
|---|---|---|
| 8601 L T | Rs. 10202-19 | Rs. 9422-40 |
| 8701 L A N | 11099-77 | 10197-20 |
| 8803 L A S | 12908-42 | 11882-00 |
| V C R | 16035-00 | 14997-00 |



...VCR/VCP ల సౌకర్యము
LAN, LAS & FST ...

AUTHORISED SALES & SERVICE DEALER
SAINATHAN & Co.,
NELLORE. Phone : 5078

త్వరపడండి గొప్ప తగ్గింపు ధరలు త్వరపడండి

PHILIPS

సంక్రాంతి శుభాకాంక్షలతో సీలింగు మరియు టేబుల్ ఫ్యాన్లపై తగ్గింపు ధరలు

1-1-88 తేది మొదలు 15-1-88 తేది వరకు

| Description Double Ball Bearing Fans | | Actual price | | Reduces price |
|---|---|---|---|---|
| 48" COLOUR CEILING FANS : | | | | |
| USHA | Rs. | 565-00 × | Rs. | 485-00 |
| ORIENT | | 570-00 × | | 505-00 |
| KHAITAN | | 565-00 × | | 485-00 |
| POLAR | | 555-00 × | | 485-00 |
| VIJAY | | 555-00 × | | 485-00 |
| MINAR | | 545-00 × | | 475-00 |
| RALLIS | | 576-00 × | | 525-00 |
| CR MPTON | | 592-00 × | | 540-00 |
| KEDIA | | 545-00 × | | 475-00 |
| 16" TABLE FANS : | | | | |
| RALLIS DELU E | | 811-00 × | | 715-00 |
| RALLIS DEL | | 742-00 × | | 660-00 |
| CROMPTON | | 658-00 × | | 625-00 |
| ORIENT | | 606-00 × | | 515-00 |
| USHA KOHI | | 658-00 × | | 585-00 |

NOTE : 1) The ab e prices are nett inclusive of all taxes.
2) Rs. 6/- ss for white ceiling fans.
3) Rs. 15/- ss for single ball bearing ceiling fans.

Sainathan & Co.
Trunk Road-NELLORE. Phone : 5078

# కలరావల్ల జిల్లాలో నూరుమందిచావు?

కలరా మహమ్మారి జిల్లాలో విస్తృతమైపోతున్నది; కలరాతో ఎక్కడికక్కడ ప్రజలు మరణిస్తున్నారు. రాబోవు ఈ సంవత్సరమంతా జిల్లాలో ఎక్కడో ఒక చోట కలరా వుండి కనిపిస్తూనే వుంటది. ఎక్కడా, ఎక్కడా అనేదేదా లేనేలేదు. సర్వవ్యాపితంగా వుంది.

కలరాకు అధికారులిచ్చిన ముద్దుగా గ్యాస్ట్రో ఎంటైరిటిస్ అని పేరుపెట్టారు. ఆధునిక వైద్య విజ్ఞానశాస్త్రం ఎంత అభివృద్ధి చెందినా కలరావ్యాధిని మాత్రం నిర్మూలించలేకపోతూంది. ఎన్ని కొత్త మందులు కనిపెట్టినా, ఈ మహమ్మారి మనుషుల ప్రాణాలు తీయటం మానటం లేదు.

ఇప్పటికి జిల్లాలో కలరావ్యాధికి గురై చనిపోయినవారిసంఖ్య ఎంతో చెప్పలేకున్నాము. అధికారులు చెప్పే సంఖ్య కాకులలెక్క. మారుమూల పల్లెటూళ్లలో చనిపోయేవారి వివరాలు అధికారులకు అందనే అందవు. ప్రైవేటు నర్సింగ్ హోంలలో ప్రాణాలు కోల్పోయేవారి వివరం అధికారులకు తెలిసే అవకాశం లేదు.

అయితే పరిస్థితి ఆందోళనకరంగా కాని ప్రాంతం లేదు. కోవూరు, కొడవలూరు, దగదర్తి తదితర మండలాలలో మూడునెలలనుండి కలరావ్యాధి ఉధృతంగా వుంది. పెయ్యలపాలెం, వెన్నూరు వంటి గ్రామాలలో కొందరు చనిపోయారట కూడా! ఆత్మకూరు, అనంతసాగరం ఎ. ఎస్. పేట మండలాలలో తుఫాను

మొత్తంమీద పరిస్థితి ఆందోళనకరంగా వుంది; భయానకంగానూవుంది. వైద్యశాస్త్రం ఇంత అభివృద్ధి చెందిన రోజులలో కూడా నెలల పర్యంతం ఒక విషవ్యాధి ప్రజలను పొట్టన పెట్టుకుంటుంటే నివారించలేకపోవటం సిగ్గుచేటైన విషయం. దాదాపు వందమందికి పైగా

## అధికారులు కళ్లు తెరవాలి!

వుండగామాత్రం అధికారులు అంగీకరిస్తున్నారు. దీనికి వారుచెప్పే కారణాలు కూడా సబబుగానే వున్నాయి. తుఫాను వల్ల బావులు కలుషితం కావటం; కరెంటు కోతవల్ల రక్షిత నీటిపథకాలు మూలపడి గ్రామస్థులు గుంటల్లో, బావుల్లోని నీరు త్రాగవలసిరావటం కలరా విషమించడానికి ప్రధాన కారణమని అధికారుల అభిప్రాయం.

అది నిజమేకావచ్చు; అయితే ఈ వ్యాధి హేతువులను దృష్టిలో పెట్టుకుని, నివారణకు తగినచర్యలు తీసుకోదగిన స్తోమత మన వైద్యశాఖకు లేదా?

జిల్లాలో ఇప్పటికు కలరావ్యాధికి గురి తర్వాత కనీసం వందమందికైనా కలరా సోకివుంటుందని అంచనా! నాలుగైదు చావులూ వున్నాయి!

సూళ్ళూరుపేట, తడ, నాయుడుపేట ప్రాంతాలలో తుఫాను ముందునుండే అతిసార వ్యాధి వార్తలు వినిపిస్తున్నాయి. మరణాల సంఖ్యకూడా ముమ్మరంగానే వుంది. కావలి డివిజనులో కనీసం పాతిక మందైనా చావుకు గురై వుంటారని అంచనా! గూడూరు తదితర గ్రామాలలో మూడునాలుగు నెలలనుండి ఎందరో గ్రామీణులు ఈ మహమ్మారి విషపు కోరలలో చిక్కుకొని విలవిలలాడుతున్నారు.

ఒక్కజిల్లాలో ప్రజలు కలరాకు బలైపోతుంటేప్రభుత్వం ఏమీపట్టనట్టు కూర్చోవడం పరిస్థితి తీవ్రతను గుర్తించకపోవడం మహాపరాధం కాని నేరం!

ఇప్పటికైనా మించిపోయిందేమీలేదు. అధికారులు, అవసరమైతే ఇతర జిల్లాం నుంచైనా డాక్టర్ల బృందాలను పిలిపించి జిల్లావ్యాప్తంగా కలరా నిరోధక కార్యక్రమం చేపట్టకుంటే ప్రజలు అన్యాయంగా ప్రాణాలు పోగొట్టుకుంటారు. కలరా టీకాలు, బావులు శుభ్రంచేయడం వంటి పనులను యుద్ధప్రాతిపదికపై చేపట్టటం అవసరం! ★

# జిల్లావార్తలు ★★

★ బూటకాలైన నీటి పథకాలు

★ గ్రిక్ పోటీలలో తలుపూరు ఫస్ట్

★ తుఫాను నష్టానికి ఆరున్నరకోట్లు ఖర్చు

★ బడికేరాని వాసిలి బడిపంతుళ్లు

### నీటి పథకాలు

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి నీటిపారుదలమంత్రిగా వుండగా 1986 నవంబర్ 25వ తారీఖు, మహిమలూరులో రక్షిత మంచినీటి పథకాలకు, పొదలకూరు భవనాలకు పునాదిరాళ్ళు వేసి పోయారు. అవి సమాధిరాళ్ళమాదిరి అట్నే పడివున్నాయి. పని ప్రారంభమైన జాడలేవీ కనపడటంలేదు; మంత్రిగారికి పదవి ఊడిపోతే, పథకాలకూ కాలం చెల్లినట్లేనా? హస్తకళ్యాణ సంగతి దేవుడెరుగు కనీసం నీటి పథకాలైనా పూర్తిచెయ్యకపోతే రాబోయే వేసవిలో ప్రజలు గొంతెండిపోరా?

### తలుపూరు ప్రతిభ

ఇటీవల కలిచేడు జోన్ పాఠశాలల విద్యార్థుల గ్రిగ్స్ పోటీలలో తలుపూరు హైస్కూలు విద్యార్థులు జూనియర్ టెన్నికాయిట్‌లో విన్నర్స్, కబాడి, బ్యాడ్మింటన్, ఖోఖోలో రన్నర్సుగానిల్చి 14 పాయింట్లతో ఛాంపియన్ షిప్ సాధించారు. పి. ఇ. టి. శ్రీ టి. వెంకటరావు కృషిని తలుపూరు ప్రశంసించారు.

### తుఫాను సాయం

జిల్లాలో తుఫాను సహాయ కార్యక్రమం కోసం ఆరుకోట్ల 5 లక్షల 80 వేలు మంజూరు కాగా, 4 కోట్ల 60 లక్షల 17 వేలు ఇప్పటిదాకా ఖర్చు చేశారట నష్టాల అంచనా, మంజూరైన నిధులు, ఖర్చుచేసిన మొత్తంలో ఒక పత్రికను జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి శ్రీ టి. వి. మోహనరెడ్డి విడుదల చేశారు. వ్యవసాయ మంజూరు 13 లక్షల 25 వేలు - ఖర్చయింది 12 లక్షల వెయ్యి, విద్యుచ్ఛక్తి నిధులు కోటి 78 లక్షలు - మొత్తం ఖర్చుచేశారట. ఆరోగ్యశాఖ కేటాయింపు కోటి 60 లక్షలు - ఖర్చయింది 42 లక్షల 47 వేలు. ప్రాణనష్టం, ఆస్తినష్టాలకు మంజూరైంది 2 కోట్ల 6 లక్షల 94 వేలట. ఈ మొత్తం ఖర్చు చేశారట.

ప్రకృతి వైపరీత్యాల సమాచారం తక్షణమే తెలుసుకోవడానికి మల్టీ యాక్సెస్ రూరల్ రేడియోసిస్టం అనే కొత్తరకం పరికరాన్ని జిల్లాకు మంజూరు చెయ్యమని ప్రధానమంత్రిని కోరినట్లు కలెక్టరు శ్రీ ప్రశాంత మహాపాత్ర చెబుతున్నారు. అటువంటివి నాలుగుసెట్లు నెల్లూరు, గూడూరు, కావలి సూళ్ళూరుపేటల్లో పెట్టించాలని అడుగుతున్నారట. మంచి ఆలోచన.

### వాసిలి బడి

వాసిలి ప్రాథమిక పాఠశాలలో పేరుకు ఆరుమంది అయ్యవార్లున్నా ఏ ఒక్కరూ బడికి హాజరుకావడంలేదట; పిల్లకాయలకు పాఠాలుచెప్పిన పాపానపోవటం లేదట. మొన్నీమధ్య ఆత్మకూరు మండలాధ్యక్షుడు శ్రీ ఆల్లారెడ్డి కృష్ణారెడ్డి ఈ పాఠశాలమీదికి హఠాత్తుగా దండెత్తిపోతే పిల్లలు గంతులేస్తుండినారట; బడి ఒక కిష్కింధవలె వుండెనట.

—తరువ 12వ పేజీలో


## సిద్ధార్థ లేబొరేటరి సర్వీసెస్

ఫోను : 6161

సాయిబాబా మందిరం ఎదురుగా, నెల్లూరు-1

ఆరవ సంవత్సరంలో అడుగిడుతున్న సందర్భంలో

మా శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

బ్లడ్ షుగర్ (రక్తంలో చక్కెర)

రెండేరెండు నిమిషములలో అత్యాధునిక మీటర్‌తో

పరీక్ష చేసి అప్పటికప్పుడే రిపోర్టు ఇవ్వబడును.

జడ్. నవనాధరావు

మెడికల్ టెక్నాలజిస్టు



## స్వస్తిక్ యూరియా ఇచ్చే వరం సుఖ సంపదలిక రైతు పరం

అలలుగా తలలూచే వచ్చని పొలాలు.
సమృద్ధిన దిగుబడి - అన్నీ వచ్చని అనుభూతులు
సాగుబడి భూములు అలాగే వున్నాయి.
దిగుబడి మాత్రం ద్విగుణీకృతం.
పొలాలకి చెమటోడ్చే కాయకష్టం చాలదు.
స్వస్తిక్ యూరియా వాడాలి. అదే సరైన పద్ధతి. అలాగే
పొందాలి ముందెన్నడూ లేని లాభాలు.

* మెరిసే తెల్లని గుండ్రని గుళికలు.
* నీటిలో పూర్తిగా కరుగుతుంది.
* పంటల పరిపూర్ణ పుష్టికి అధిక తమ నత్రజని.
* పూర్తిగా నత్రజని ఉపయుక్తం.
* ద్రవంతో క్రిమినాశిని గాని, కీటకనాశిని గాని కలిపి చల్లుకునే వీలు.
* దృఢమైన 50 కిలోల ప్యాకింగ్‌లో లభ్యం.

FCI

స్వస్తిక్

యూరియా

46% నత్రజనితో కూడినది



దీ ఫర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.

6-2-30/ఏ, ఎరమ్-ర మంజిల్, హైదరాబాద్-500 004 (ఆం.ప్ర.)

# ఎమ్జీ ఆర్‌కు ఎన్టీ ఆర్‌కు ఎక్కడుంది సామ్యం?

తమిళనాడు పేదలపాలిట పెన్నిధి, ప్రజా నాయకుడు అయిన తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. జి. రామచంద్రన్ హఠాన్మరణానికి శ్రద్ధాంజలి ఘటించడానికి మద్రాసు వెళ్ళిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావు "సినిమా రంగంలో నైతేనేమి, రాజకీయ రంగంలో నైతేనేమి నాకు మార్గదర్శి మా అన్నగారు ఎం. జి. ఆర్", అన్నారు.

సినిమా హీరోగా ప్రజల హృదయాలలో సంపాదించుకున్న స్థానంతో ఎం. జి. ఆర్. రాజకీయ రంగంలో ప్రవేశించలేదు. ఆయనకు ఎన్నో ఏళ్ళుగా రాజకీయ రంగంతో సంబంధం ఉంది. ఆయన మొదట కాంగ్రెస్ తో ఉండి, ఖద్దరు దుస్తులు ధరిస్తూ వచ్చారు. నటుడుగా తను సంపాదించిన ధనంలో ఎంతో మొత్తాన్ని పేదప్రజలకు అర్పించారు. గుప్తదానాలెన్నో చేశారు. అభాగ్యులను ఎంతోమంది ఆదుకున్నారు. ఇలా ఆయన సంపాదించిన పలుకుబడినే ద్రవిడ మున్నేట్ర కళగం నాయకుడు స్వర్గీయ సి. ఎన్. అన్నాదురై తన ప్రచారానికి వినియోగించుకోవడం మొదలెట్టడంతో రాజకీయ రంగంలో ఎం. జి. ఆర్ స్థానం సుస్థిరమైంది. 1967 లో ఈయనపై



హృదయంతో తమిళుల అభిమానం గెల్చుకున్న ధన్యుడు ఎమ్జీఆర్

మరో నటుడు కె. శే. ఎం. ఆర్. రాధ తుపాకి ప్రేల్చి గాయపరచడంతో ఈయనపట్ల ప్రజల సానుభూతి మరింత పెరిగింది. పార్టీ సేకరించిన నిధులకు లెక్కలు చూపించమని అడిగినందుకు 1972 లో ఈయన్ని కరుణానిధి డి. ఎం. కె పార్టీ నుంచి బహిష్కరించడంతో ఈయన ఎలాగైనా రాజకీయ రంగంలోనే అనూహ్యమైన విజయాన్ని సాధించాలని ప్రజాభిమానులతో ఈయన కొత్తగా స్థాపించిన అన్నా ద్రవిడ మున్నేట్ర కళగానికి ఘనవిజయం చేకూరేలా చేశారు. స్వల్ప వ్యవధిలోనే ఆ పార్టీ అధికారంలోకి రాగలిగిందంటే ఎం. జి. ఆర్. అదంతా తన శక్తి సామర్థ్యాలు, నటుడుగా తను సాధించిన ప్రేక్షకుల అభిమానం అని ఎవ్వరూ అనుకోలేదు. బలహీన వర్గానికి ఆయన చేసిన మేలు అంతా ఇంతా కాదు. మధ్యాహ్న పౌష్టిక భోజన పథకాన్ని మనదేశంలో తొలుత ప్రవేశపెట్టినది ఈ మహనీయుడే. పేదప్రజలకు ఉచిత విద్యావసతులు కల్పించారు. చిన్న చిన్న గుడిసెలకో సైతం విద్యుచ్ఛక్తి బల్బులు వెలిగేలా చేశారు. వర్షాకాలంలో రిక్షా కార్మికులు ఇబ్బంది పడకుండా అందరికీ రెయిన్‌కోట్లు సమకూర్చారు. ఈయ

—తరువ 11 వ పేజీలో



'బజారు రౌడీ'లో బుద్ధిమంతురాలులాగా కన్పిస్తున్న 'నదియ'

# గోపాలరెడ్డిపై పెద్దభారం!

బహుజనరంజకమైన చిత్రాలు నిర్మించిన నెల్లూరీయుడు, భార్గవ్ ఆర్ట్ ప్రొడక్షన్స్ అధినేత ఎస్. గోపాలరెడ్డిని ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర అభివృద్ధి సంస్థ డైరెక్టర్‌గా ప్రభుత్వం నియమించిందన్న వార్త చలనచిత్ర పరిశ్రమలోని వారందరికీ ఎంతో ఆనందం కలిగించింది.

ఇంతకాలంగా ఈ సంస్థ అనాధగా వుంటూవచ్చింది. 1987 అక్టోబర్ 14 తో డి. వి. ఎస్. రాజు అధ్యక్షతన పనిచేసిన బోర్డు కాలపరిమితి ముగిసింది. కొత్తబోర్డు నియామకం జరగలేదు సరికదా పాతబోర్డు కాలపరిమితి పొడిగించబడనూ లేదు. పైగా, అంతకుముందు రాష్ట్ర సహకారశాఖ కమిషనర్ ఎ. పైడు ఖ

### గుడ్ న్యూస్

ఈ చలనచిత్ర అభివృద్ధిసంస్థ కార్యక్రమాలలో జోక్యంచేసుకుని, పెత్తనం చెలాయించాలని ప్రయత్నించారు. అసలీ సంస్థను నిర్వీర్యంచేసి, దాని అధి

—తరువ 11వ పేజీలో

# ఎవరికోసం ఇంకా ఈ శ్లాబ్ సిస్టం?

"స్లాబ్" పద్ధతిని ఉండాలా లేక రద్దు చేయాలా అనే విషయమై పునరాలోచించడం జరుగుతుందని వాణిజ్య పన్నుల శాఖామాత్యులు చేసిన ప్రకటన ఎందరో నిర్మాతలకు నిరుత్సాహం కల్గించింది. అసలు ఈ 'స్లాబ్' విధానం వల్లనే చిత్రాలను అత్యధిక మొత్తాలకు ఇంతవరకు అమ్మడానికి వీలయింది. ఆ పద్ధతి తీసేస్తే అసలు కొనుగోలుదారులు వస్తారా అన్న భయం ఇప్పట్నుంచే పీడించడం మొదలెట్టింది.

తలా తోకాలేని ఏదో ఒక కథతీసుకుని, హడావిడిగా తీసి చుట్టేసి, అత్యల్పకాలంలోనే అత్యధిక లాభాలు ఆర్జించడానికి తోడ్పడేది ఈ స్లాబ్. అందుకే ముఖ్యమంత్రి దీనిని ప్రవేశపెట్టారు. కాని, ఇది కొన్ని దుష్పరిణామాలకు దారితీస్తుందని అప్పుడెందరు చలనచిత్ర ప్రముఖులు చెప్పినా ఆయన పట్టించుకోలేదు. తెలుగుచిత్ర పరిశ్రమలో తనవారైన


### పరిశ్రమ పాడుబడి పోతున్నా ప్రభుత్వం మేలుకోవడంలేదు!

కొందరు నిర్మాతలకు ఇది ఎంతగానో ఉపకరిస్తుందని భావించాడాయన. అట్లాగే ఆయనవారైన ఎందరో నిర్మాతలు మొదట్లో పుష్కలంగా సంపాదించుకున్నారు. కాని, చిత్రాలలో నాణ్యత లోపించేసరికి కొనుగోలుదారులు నష్టపోసాగారు. పాత కొనుగోలుదారులు వెనక్కు తగ్గి, కొత్త కొనుగోలుదారులు రాసాగారు. ఇలా మరికొంతకాలంసాగింది. పుంఖానుపుంఖాలుగా చిత్రాలు విడుదలవడంతో ప్రేక్షకులకు సినిమాల పట్ల ఆసక్తి సన్నగిల్లింది. కొనుగోలుదారులకు తెలివి మీరింది. చిత్రాలకు అడ్వాన్సులుమాత్రం చెల్లించి, అవి విడుదలయ్యే రోజున అంత డబ్బు చెల్లించలేము గనుక ఎంత తక్కువ రేటుకు ఇవ్వగలరో చెప్పుడు అని బేరమాడటం మొదలెట్టారు. ఆఖరి క్షణంలో చిత్రం విడుదలకు అడ్డుతగిలే పరిస్థితి ఏర్పడితే నిర్మాతమాత్రం ఏం చేయగలడు? అందుచేత, ఏదో ఒక మొత్తానికి చిత్రాన్ని సెటిల్ చేయక తప్పడంలేదు. క్రమక్రమంగా ఈ స్లాబ్ విధానం ఇది వరకు కొందరికి ఒక 'వరం'లా ఉన్నది ఇప్పుడు 'శాపంగా' పరిణమించింది. చిరంజీవి, బాలకృష్ణలు తప్ప ఇతర హీరోలతో చిత్రాలుతీసే నిర్మాతలందరూ ఇరుకున పడ్డారు. ఇక, బాలకృష్ణతో తయారైన 'భానుమతిగారి మొగుడు' ఫెయిల్ అయింది. నిర్మాతకు బాగా లాభాలు చేకూరాయేగాని, కొన్నవారే దెబ్బతిన్నారు. ఇట్టా చిరంజీవి చిత్రం కూడా ఏదో ఒకటి ఫ్లాప్ అయితే, ఇక అంతే సంగతులు. అప్పుడిక 'స్లాబ్' పద్ధతివల్ల ఏ ప్రయోజనమూ ఉండదు. అందుచేత, ఈ స్లాబ్ తీసివేయడంవల్ల తెలుగుచిత్ర పరిశ్రమకు ఎంతో ఇంతో మేలే జరుగుతుంది. అత్యధిక లాభాలకు ఆశపడకుండా అందరూ చక్కని చిత్రాలు నిర్మించడంపట్ల దృష్టిని కేంద్రీకరిస్తారు. చిత్రాల సంఖ్య తగ్గి, చిత్రాల నాణ్యత పెరిగేసరికి ప్రేక్షకులుకూడా ఇదివర

—తరువ 11 వ పేజీలో


గ్రీటింగ్ కార్డ్సు & స్టేషనరీ
ఉమా పేపర్ మార్టు
16/1161, గాంధీనగర్, నెల్లూరు-1.
(సన్‌డే మార్కెట్ వీధి)
మా వద్ద అన్నిరకముల పేపరు, ప్రింటింగ్ మెటీరియల్, బైండింగ్ మెటీరియల్ పెండ్లిపత్రికలు లభించును.

శ్రీ గణేష్ ఫోన్: 7191
ఆటో జెరాక్స్
అమోనియా ప్రింటింగ్
జాబ్‌టైపింగ్ అండ్ డూప్లికేటింగ్
జిల్లాకోర్టు ఎదురుగా, నెల్లూరు 3

HALLWYN
Sleek. And Tough.

A. P. Government Authorised
Cabinets-Tables-Chairs-Filing Cabinets
Authorised Dealers
BABU ELECTRONICS
Kapu Street, NELLORE Ph : 4212

